TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-88 | పేజీలు:-4 | శుక్రవారం 06 - 03 - 2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## శంకుస్థాపన చేసింది నేనే
# పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే
- వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 30 ఏళ్లు పూర్తి
- నాడు ప్రకాశం ప్రజల కష్టాలు చూడలేకే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టానన్న సీఎం
- ఈ ఏడాది జులై నాటికి తొలి దశ పనులు పూర్తి చేసి కృష్ణా జలాలు అందిస్తాం
- 2027-28 నాటికి వెలిగొండ ఫేజ్-2 పనులు కూడా పూర్తి చేస్తామని వెల్లడి
- గత ప్రభుత్వం ప్రాజెక్టును పూర్తి చేయకుండానే ప్రారంభోత్సవం చేసిందని విమర్శ



**అమరావతి :**
వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి సరిగ్గా 30 ఏళ్లు పూర్తయ్యింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "వెలిగొండకు శంకుస్థాపన చేసింది నేనే... పూర్తి చేసి నీళ్లు ఇచ్చేది నేనే" అని ఆయన స్పష్టమైన ప్రకటన చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా రైతాంగం చిరకాల వాంఛ అయిన ఈ ప్రాజెక్టు పనుల పురోగతిని, భవిష్యత్ కార్యాచరణను ఆయన ప్రజలతో పంచుకున్నారు. 1996 మార్చి 5వ తేదీ తనకు ఇంకా స్పష్టంగా గుర్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆనాడు ఉమ్మడి ప్రకాశం - మిగతా 2 లో

## 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం
# ఆవేదన కలిగిస్తోంది'



- ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్
- కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కల్యాణ్
- సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ

**అమరావతి :**
రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల - మిగతా 2 లో


2 లో

## జగన్ జీతం తీసుకోవడం లేదు

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరు కాకపోవడంపై అయ్యన్నపాత్రుడు అసహనం
- గవర్నర్ ప్రసంగం రోజున సభలో కాసేపు ఉన్నంత మాత్రాన అది పూర్తి హాజరు కాదని వ్యాఖ్య
- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం సాధ్యం కాదన్న స్పీకర్

## 'భారత అతిథి నౌక'పై
# అమెరికా దాడి చేసింది!

- ఇరాన్ మంత్రి..
- స్పందించిన భారత్
- ఫిబ్రవరి 16 నుండి 25 వరకు విశాఖ తీరంలో విన్యాసాల్లోపాల్గొన్న ఐరిస్ దేనా
- భారత అతిథిపై దాడి జరిగిందన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- ఫిబ్రవరి 25 తర్వాత ఆ యుద్ధ నౌక భారత అతిథి కాదన్న అధికార వర్గాలు



**ఢిల్లీ :**
భారత్ తూర్పు తీరంలో జరిగిన నౌక విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళుతున్న ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా ముంచివేసిన విషయం తెలిసిందే. విశాఖలో జరిగిన విన్యాసాల్లో పాల్గొన్న ఈ నౌక శ్రీలంక సమీపానికి చేరుకుంది. అప్పటికే అమెరికా, ఇజ్రాయెల్‌తో ఇరాన్ యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో... ఐరిస్ దేనా అనే ఈ యుద్ధ నౌకపై అమెరికా దాడి చేసింది. ఈ దాడిని భారత అతిథిపై జరిగిన దాడిగా ఇరాన్ మంత్రి అభివర్ణించగా, భారత ప్రభుత్వ వర్గాలు దీనిని కొట్టిపారేశాయి. ఐరిస్ దేనా మీద దాడిపై ఇరాన్ - మిగతా 2 లో



2 లో

తిరుపతిలో కవిత నోట
## 'జై ఆంధ్ర' నినాదం

- తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన కవిత
- రేణిగుంట విమానాశ్రయంలో జై ఆంధ్ర అంటూ నినాదం
- తన పార్టీకి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని వ్యాఖ్య

## సమస్యలకు సైనిక చర్యలు
# పరిష్కారం కాదు

- యుద్ధాలకు ముగింపు పలకాలి
- భారత ప్రధానమంత్రి మోదీ
- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైన‌బిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం
- ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్లు ప్రకటించారు



**ఢిల్లీ :**
ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారమని అన్నారు. - మిగతా 2 లో


2 లో

## తెలంగాణలో
# భానుడి భగభగ

- ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు
- వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన

## రాజ్యసభ
# బరిలో కాంగ్రెస్



- నామినేషన్లు దాఖలు చేసిన సింఘ్వీ, నరేందర్ రెడ్డి
- తెలంగాణ నుంచి రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్
- అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు
- సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం
- అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే

**హైదరాబాద్ :**
తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల - మిగతా 2 లో

## గోదావరి పుష్కరాల కోసం
# తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

- గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జులై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం
- 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు



**హైదరాబాద్ :**
తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర - మిగతా 2 లో

# సంపాదకీయం

## పశ్చిమాసియా మంటలు!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూల బాధ్యతారహిత చర్యతో ఒక్కసారిగా పశ్చిమాసియా నిప్పులకొలిమైంది. శనివారం ఉదయం ఒక పథకం ప్రకారం ఇజ్రాయెల్, అమెరికా సైనిక బలగాలు ఇరాన్ రాజధాని టెహ్రాన్ సహా అనేక నగరాలు, పట్టణాలపై బాంబులతో, క్షిపణులతో విరుచుకుపడి ఆరంభంలోనే ఇరాన్ మత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీతోపాటు ఆయనతో చర్చిస్తున్న కీలకమంత్రులు, రక్షణరంగ బాధ్యులతో సహా దాదాపు 30 మందిని హత మార్చాయి. పర్యవసానంగా యుద్ధం ఆరంభమైన మూడో రోజుకే ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియా దేశాలన్నీ భగ్గున మండుతున్నాయి. అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా సాగుతున్న ఈ దాడులతో కోట్లాదిమంది ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కుని ఉన్నారు. మంగళవారం విమాన రాకపోకలు మొదలెడతామని దుబాయ్ అంటు న్నది. సాధ్యాసాధ్యాలపై సంశయాలున్నాయి. సాధారణంగా యుద్ధం తొలి దశలో దేశాధినేతలు, ఇతర కీలక బాధ్యుల జోలికి పోరు. చర్చలకు రప్పించటం, రాజీ తప్ప మరే మార్గమూ లేదన్న అభిప్రాయం కలిగించడం దీని వెనకుండే వ్యూహం. కానీ ట్రంప్, నెతన్యాహూల దుందుడుకుతనం ఆ అవ కాశానికి శాశ్వతంగా తలుపులు మూసింది. అందుకే యుద్ధం ఎడతెగకుండా సాగుతుందన్న అభిప్రాయం బలపడుతోంది. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడ్డ ఎప్‌స్టీన్‌తో ఉన్న నీతిబాహ్య సంబంధాలు బట్టబయలు కావటం, స్వీయ తప్పిదాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ దివాలా స్థితికి చేరుకుని సాధారణ ప్రజానీకం దుర్భరమైన స్థితిలో బతుకీడ్వటంవంటి పరిణామాల నేపథ్యంలో వచ్చే నవంబర్ మధ్యంతర ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిసి ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగించారు. అటు పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయి పదవీభ్రష్టత్వం, జైలు తప్పవని బెంగటిల్లుతున్న నెతన్యాహూ సరిజోడీ అయ్యారు. ఇద్దరికిద్దరూ ప్రపంచాన్ని ప్రమాదపుటంచుల్లోకి నెట్టారు. అంతక్రితం మాటెలా ఉన్నా పశ్చిమాసియాకు సంబంధించి అమెరికా మూడున్నర దశాబ్దాలుగా కట్టుకథలతో కాలక్షేపం చేస్తోంది. అకారణంగా దాడులకు దిగుతూ, జనహననానికి పాల్పడుతూ తప్పుడు సాకులు వెదుకుతోంది. మొదట ఇరాక్‌కువైట్‌ల మధ్య చిచ్చురగిల్చి, ఆ తర్వాత ఇరాక్‌ను అదుపు చేయడానికంటూ 1990-91లో 'ఆపరేషన్ డిజర్ట్ స్టార్మ్' పేరిట అమెరికా విరుచుకుపడింది. కనీసం అప్పుడు భద్రతా మండలి అనుమతి తీసుకుంది. 35 దేశాలను తోడుతెచ్చుకుంది. అసత్యాలే చెప్పినా దేశ ప్రజలనుద్దేశించి సీనియర్ బుష్ నాలుగు దఫాలు ప్రసంగించారు. కానీ చివరకు అదంతా అమెరికా మాయోపాయం వల్లే జరిగిందని ఆలస్యంగా గ్రహించిన చాలా దేశాలు సీనియర్ బుష్ కుమారుడు జార్జి డబ్ల్యూ బుష్ ఆధ్వర్యంలో సాగిన 2003 నాటి 'ఆపరేషన్ ఇరాకీ ఫ్రీడమ్' యుద్ధానికి మొహం చాటేశాయి. 'జీవ రసాయన ఆయుధాల' సాకుతో జరిపిన ఆ యుద్ధానికి బ్రిటన్, పోలెండ్, ఆస్ట్రేలియాలు మాత్రమే సహకరించాయి. భద్రతామండలి ఆమోదం దక్కలేదు. 2015 నాటికి 'జీవ రసాయన ఆయుధాలు' కూడా బూటకమని తేలింది.అందుకే కావొచ్చు... ట్రంప్ భద్రతామండలి సంగతలా ఉంచి, కనీసం చట్ట ప్రకారం అమెరికా ప్రతినిధుల సభ అనుమతి సైతం తీసుకోకుండా ఇప్పుడు చిచ్చు రగిల్చారు. ప్రపంచంలో జరిగే ఏ యుద్ధంలోనూ తలదూర్చబోనని హామీ ఇచ్చి ట్రంప్ గద్దెనెక్కారు. తీరా అందుకు విరుద్ధమైన పోకడలుపోతున్నారు. వాస్తవానికి అమెరికాఇరాన్‌లు ఒప్పందానికి చేరువలోవున్నాయని మధ్యవర్తి ఒమన్ ప్రకటించింది. కానీ 24 గంటలు గడవకుండానే ఏకపక్షంగా ట్రంప్ ఈ దుస్సాహసానికి తెగబడ్డారు.ఇరాన్‌తో స్నేహం నటిస్తూనే సౌదీ ద్రోహం చేసిందనీ, ఖమేనీపై దాడి వెనక దాని పాత్ర ఉన్నదనీ మీడియా కథనం. తమ సైనిక స్థావరాలుంటే ఇరుగుపొరుగు కన్నెత్తి చూడరని చెబుతూ 80వ దశకం నుంచి గల్ఫ్ దేశాలన్నిటా అమెరికా వాటిని నెలకొల్పింది. ఇరాన్ ప్రతీకార దాడులు అదంతా భ్రమగా తేల్చాయి. ఇప్పుడు హోర్ముజ్ జలసంధి మూతబడింది. ట్రంప్ నెతన్యాహూ ద్వయం కదిలించిన ఈ తేనెతుట్టె ఇంకెన్ని పరిణామాలకు దారి తీస్తుందో,ఎంత జన నష్టానికీ, విధ్వంసానికీ కారణమవుతుందో చూడాల్సి ఉంది.

## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

**మొదటిపేజీ తరువాయి** -ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణలో భానుడి భగభగ

**మొదటిపేజీ తరువాయి** -తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

## తిరుపతిలో కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం

**మొదటిపేజీ తరువాయి** -తెలంగాణ రాజకీయాల్లో తనకంటూ ఒక నూతన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న కల్వకుంట్ల కవిత తిరుపతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు ఇప్పటికే సంకేతాలిచ్చిన ఆమె... తిరుమల శ్రీవారి మొక్కు తీర్చుకోవడానికి కుటుంబ సభ్యులు, జాగృతి నాయకులతో కలిసి తిరుపతికి చేరుకున్నారు.రేణిగుంట విమానాశ్రయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలో ఆమె 'జై ఆంధ్ర' అని నినాదం చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తన రాక సందర్భంగా ఏపీలోని శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారని కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో తాము ప్రారంభించబోతున్న రాజకీయ పార్టీకి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానని అన్నారు.మరోవైపు, తనను ఇబ్బంది పెట్టిన కేసుల నుంచి కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. సత్యం తన వైపు ఉన్నందునే దైవకృపతో కేసుల నుంచి విముక్తి లభించిందని, ఆ మొక్కు తీర్చుకునేందుకే అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు వెళుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా తాను స్థాపించబోయే కొత్త రాజకీయ పార్టీకి శ్రీవారి ఆశీస్సులు ఉంటాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అస్తిత్వం ప్రాతిపదికగా తన రాజకీయ ప్రయాణం ఉంటుందని చెబుతున్న కవిత, ఏపీలో 'జై ఆంధ్ర' అనడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఏమైనా ఉన్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న ఏపీ సెటిలర్ల ఓట్లు ఏ ఎన్నికల్లోనైనా కీలకంగా మారుతుంటాయి. ఈ నేపథ్యంలో, వారిని ఆకట్టుకోవడానికి కవిత ఈ నినాదాన్ని వాడుకున్నారా? అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు వెళుతున్నారు. రేపు ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు. ఈ పర్యటన ముగిసిన వెంటనే తన కొత్త పార్టీ పేరు మరియు విధివిధానాలను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# శంకుస్థాపన చేసింది నేనే పూర్తి చేసి నీళ్లిచ్చేది నేనే

**మొదటిపేజీ తరువాయి** - జిల్లాలోని పశ్చిమ ప్రాంతం తీవ్ర కరవు కాటకాలతో, కనీసం తాగడానికి నీళ్లు లేక అల్లాడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ప్రజల కష్టాలు తీర్చేందుకు 30 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు తొలి అడుగు వేశానని గుర్తుచేసుకున్నారు. శ్రీశైలం జలాశయం ఫోర్‌షోర్ నుంచి 43.50 టీఎంసీల నీటిని మళ్లించి... ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి తాగునీరు అందించాలనే బృహత్తర లక్ష్యంతో నాడు వెలిగొండకు భూమిపూజ చేశామని తెలిపారు.అయితే, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి 2014-19 మధ్య తమ ప్రభుత్వ హయాంలో రూ.1,414 కోట్లు ఖర్చు చేసి పనులను వేగవంతం చేశామన్నారు. కానీ, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అరకొర పనులతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభోత్సవాలంటూ



ప్రజలను మోసం చేసి నవ్వులపాలైందని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చామని చంద్రబాబు తెలిపారు. గతంలో పెండింగ్ ఉన్న రూ.140 కోట్ల బిల్లులను వెంటనే క్లియర్ చేశామని, ప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటివరకు రూ.585 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతున్నాయని, హెడ్ రెగ్యులేటర్‌కు సంబంధించి 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. అలాగే రూ.456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు చురుగ్గా సాగుతున్నాయని పేర్కొన్నారు.రైతుల కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, ఈ ఏడాది (2026) జులై నాటికి వెలిగొండ తొలి దశ (ఫేజ్-1) పనులు పూర్తి చేసి కృష్ణా జలాలను తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారు. అలాగే 2027-28 నాటికి ఫేజ్-2 నిర్మాణం కూడా పూర్తి చేస్తామన్నారు. కరవు ప్రాంతంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చి, హార్టికల్చర్ సాగును ప్రోత్సహించి రైతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'

**మొదటిపేజీ తరువాయి** - కోసం అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశాఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు.రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ: ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయసున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు.వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్‌ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్‌లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం.వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా



దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు.

# జగన్ జీతం తీసుకోవడం లేదు



**మొదటిపేజీ తరువాయి** - ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు గైర్హాజరవుతుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్రంగా స్పందించారు. ఈరోజు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యల గురించి గళం విప్పుతారని ఓట్లు వేసి గెలిపిస్తే, సభకు రాకుండా పారిపోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనని మండిపడ్డారు. సభకు హాజరుకాకుండా కేవలం బయట ఉంటూ జీతభత్యాలు తీసుకోవడం నైతికంగా సరికాదని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలంతా జీతాలు తీసుకుంటున్నారని, ఆ పార్టీ అధినేత జగన్ మాత్రం జీతం తీసుకోవడం లేదని చెప్పారు.కేవలం గవర్నర్ ప్రసంగం రోజున వచ్చి కాసేపు నిరసన తెలిపి వెళ్లినంత మాత్రాన అది పూర్తిస్థాయి హాజరు అనిపించుకోదని స్పీకర్ స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం వరుసగా 65 రోజుల పాటు సభకు అనుమతి లేకుండా గైర్హాజరైతే ఆ సభ్యులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని, వారికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే ప్రజా ప్రతినిధులను 'రీకాల్' చేసే హక్కు ప్రజలకు ఉండాలని, దీనిపై చట్ట సవరణలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమస్య కేవలం ఏపీకే పరిమితం కాదని, దేశవ్యాప్తంగా చట్టసభల గౌరవాన్ని కాపాడటానికి లోక్‌సభ స్పీకర్‌ను కలిసి చర్చిస్తానని తెలిపారు.ప్రస్తుతం అసెంబ్లీలో ప్రతి ఎమ్మెల్యే సీటు వద్ద ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా సభ్యుల హాజరును కచ్చితంగా నమోదు చేస్తున్నామని, దీని ద్వారా ఎవరు ఎంతసేపు సభలో ఉన్నారో రికార్డు అవుతుందని స్పీకర్ వివరించారు. నిబంధనల ప్రకారం కనీసం 10 శాతం సీట్లు (18 మంది ఎమ్మెల్యేలు) ఉన్న పార్టీకి మాత్రమే ప్రతిపక్ష హోదా లభిస్తుందని, కేవలం 11 సీట్లు ఉన్న వైసీపీకి ఆ హోదా ఇవ్వడం సాధ్యం కాదని అయ్యన్న పాత్రుడు మరోసారి తేల్చిచెప్పారు.

# రాజ్యసభ బరిలో కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి** - మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారి కంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది. ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను



సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానాలను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్ర పక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రా యమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# 'భారత అతిథి నౌక'పై అమెరికా దాడి చేసింది!


**మొదటిపేజీ తరువాయి** -

విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పందిస్తూ, ఇరాన్ తీరానికి సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరంలో సముద్రంలో అమెరికా దారుణానికి పాల్పడిందని అన్నారు. తమ దేశానికి చెందిన ఈ నౌకను అన్యాయంగా పేల్చివేశారని మండిపడ్డారు. 130 మంది సిబ్బందితో ఉన్న భారతీయ నౌకాదళ అతిథిని అంతర్జాతీయ జలాల్లో ఎలాంటి హెచ్చరికలు లేకుండా పేల్చివేశారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.ఇరాన్‌కు చెందిన ఈ నౌకను 'భారత నావికాదళ అతిథి' అని ఇరాన్ మంత్రి పేర్కొనడం పట్ల భారత అధికార వర్గాలు స్పందించినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇది దురదృష్టకర సంఘటన అయితే ఈ యుద్ధ నౌక ఆపద సమయంలో తమ సహాయం కోరలేదని వెల్లడించాయి. ఫిబ్రవరి 16 నుంచి 25 వరకు విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో ఇరాన్‌కు చెందిన ఐరిస్ దేనా పాల్గొన్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత ఆ నౌక ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లిందని, ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిందని గుర్తు చేశాయి.ఫిబ్రవరి 25న ఈ ఓడ తిరిగి బయలుదేరి భారత సముద్ర జలాలను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించిందని అధికారిక వర్గాలు వెల్లడించినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వచ్చాయి.

ఫిబ్రవరి 16 నుండి 25 వరకు మాత్రమే ఆ నౌక భారత అతిథి అని, అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించిందని ఆ వర్గాలు తెలిపాయి. అదే సమయంలో ప్రమాదక సమయంలో ఆ నౌక ఎలాంటి సహాయాన్ని కోరలేదని వెల్లడించాయి.

# సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు

**మొదటిపేజీ తరువాయి** - దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి" అని తెలిపారు.ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.అదే సమయంలో భారత్ ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు



తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్‌లో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.



**సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ దాడులు. ఫైనాన్స్ విభాగంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ అధికారి సంతోష్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ బృందం.**

# అంగన్‌వాడీ కేంద్రాలలో కలెక్టర్ తనిఖీ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం



**నిజం న్యూస్ వికారాబాద్ జిల్లా దుద్యాల, మార్చి 5** వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి గురువారం దుద్యాల మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాలలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, పాలు, గుడ్ల నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం చిన్నారుల మధ్య కూర్చుని వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు పిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సక్రమంగా అందాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, అంగన్‌వాడీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.

# రోడ్డు ప్రమాదం లో గాయపడిన ఇద్దరు సీనియర్ జర్నలిస్టులు సురేష్ యాదవ్, ధనంజయ చారి లను

పరామర్శించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు:- ఎర్ర యాకన్న



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 5:**ఆఫీస్ పని మీద కూకట్ పల్లి నుండి జూబ్లీహిల్స్ ప్రాంతంలో నీ తన కార్యాలయం వద్ద వెళుతున్న ఇద్దరు సీనియర్ జర్నలిస్టులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి డికొట్టిన ఘటన లో ఇద్దరు తీవ్ర గాయాలపాలైన చికిత్స పొందుతున్నా మిత్రులను తన స్వగృహం లో పలకరించి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్న కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థలలో పని చేస్తున్న విలేకరులపై అక్కడ పని చేసే కొందరు తమ సొంత పనులకు వాడుకుంటూ ఇలాంటి రోడ్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని. కావున విలేకర్లు కూడ చూసి పని చేయాలని సూచించారు. ఇలాంటి ప్రమాదాలకు బాధ్యులు ఎవరు అని ప్రశ్నించారు. ఇప్పుడు ప్రమాదం లో గాయపడిన సీనియర్ జర్నలిస్టులు సురేష్ యాదవ్, ధనంజయ చారి కోలుకోవడానికి సుమారు మూడు నెలల సమయం పడుతుందని, ఈ సమయం కుటుంబ పోషణ ఎలా ఉంటుందో ఒక్కసారి యాజమాన్యాలు ఆలోచన చేయాలని కోరారు. కావున స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్ ముదిరాజు, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజి బాబు పద్మశాలి నేత, వరుడు సుజాత నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# కనబడుట లేదు ... చట్టం... న్యాయం... ధర్మం...



**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 5:**ఆయేషా హత్య పై సోషల్ మీడియాలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వలపై నెటిజన్స్ ఆగ్రహం.'మీ బిడ్డను చంపిన హంతకులని పట్టుకుంటాం" అని చెప్పి ఖననం చేసిన ఆయేషా మీరు అస్థికలని మళ్ళీ బయటికి తీసి తీసుకువెళ్లిన సిబిఐ. 18 ఏళ్ల తర్వాత " దోషులెవరో పట్టుకోవడం మా వల్ల కాలేదు " అని అస్థికలను తిరిగి అప్పగించారు. ఇక్కడ మట్టిలో కలిసిపోయింది ఆయేషా మీరా అస్థికలే కాదు.. చట్టం.. న్యాయం.. ధర్మం. పెద్దోడికి అన్యాయం జరిగితే క్షణాల్లో న్యాయం జరిగే దిశగా సంస్థలు ... నేడు పెదోడుకు జరిగితే మౌనం ఎందుకో. ప్రశ్నించాల్సిన సంఘాలు, ప్రతిపక్షాలు కేవలం ... ప్రకటనలకే పరిమితం.

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ ఎన్నికల

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న లిమాజీ శాసనసభ్యులుకూన శ్రీశైలం గౌడ్..



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, మార్చి 5:**కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఈ రోజు అసెంబ్లీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ సభ్యుడి గా వెం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరయ్యారు...ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించారు...ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# "రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇప్పించిన"

-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




**నిజం న్యూస్ పటాన్ చెరువు, మార్చి 5:**పటాన్ చెరువు నియోజకవర్గంలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "విజయవాడ, అమరావతి, కాంక్రీట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ"లో ఓనర్ రామచందర్ దగ్గర డ్రైవర్ లుగా ప్రశాంత్, తహిర్, అన్సారీ, డ్రైవర్ లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది... ఏమి కారణం లేకుండా ముగ్గురినీ లారీ ఓనర్ రామ్ చందర్, డ్రైవర్ లనీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది... రెడీమిక్స్ డ్రైవర్ లకి ఒక్కొక్కరికి 16000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా గత సంవత్సరం డిసెంబర్ నెల, వేత్తనం ముగ్గురికి కలిపి మొత్తం 48000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, ముగ్గురు రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన, "రెడీమిక్స్ ఓనర్ రామచంద్రరావు, దగ్గరికి వెళ్లి డ్రైవర్ లకు ముగ్గురికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం డిసెంబర్ ఒక్క నెల వేతనం ఒక్కొక్కరికి 16000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా ముగ్గురికి కలిపి మొత్తం 48,000/- రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ లు ప్రశాంత్, తాహిర్, అన్సరీ, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 5:**మార్చి 8 ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.. గురువారం ఉమ్మడి కే పి హెచ్ బి డివిజన్ , బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, ఆధ్వర్యంలో ముఖ్య నాయకులతో రివ్యూ సమావేశం కెపిహెచ్బి కాలనీ కమిటీ హాల్లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు అందరూ విచ్చేసి వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు...

# 10వ తరగతి హాల్ టికెట్లు విడుదల ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోండి

**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 5:** తెలంగాణ విద్యాశాఖ 2026 పదో తరగతి (రూజ) వార్షిక పరీక్షల హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేసింది. విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసి హాల్ టికెట్లను పొందవచ్చు.ముఖ్య వివరాలు:అధికారిక వెబ్‌సైట్: ఎంవ్.వశ్రీఖఅస్త్రుఖఋ.స్త్రశీజ.ఱఅవిధానం: వెబ్‌సైట్‌లోకి వెళ్లి »SSC Haశ్రీశ్రీ ఙఱఓఎవ్ం మీఖతీఎష్ట్ర 2026' లింక్‌పై క్లిక్ చేయాలి. జిల్లా, పాఠశాల పేరు, పుట్టిన తేదీ వివరాలను సమర్పించి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలి.జాగ్రత్తలు: హాల్ టికెట్‌పై ఫోటో, సంతకం, పరీక్షా కేంద్రం వివరాలను సరిచూసుకోవాలి. తప్పులుంటే వెంటనే ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలి.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ శుభాకాంక్షలు.

# కంప్యూటర్, మొబైల్ రిపేర్ శిక్షణతో యువతకు ఉద్యోగం స్వయం ఉపాధి అవకాశాలు




**నిజం న్యూస్ హైదరాబాద్ మార్చి 5:**హైదరాబాద్‌లోని విన్‌టెక్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు మరియు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కంప్యూటర్, ల్యాప్‌టాప్, మొబైల్ రిపేర్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 20 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల యువకులు, కనీసం 10వ తరగతి విద్యార్హత కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులు. రెండు నెలల వ్యవధిలో పూర్తిస్థాయి 100% ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించి, ఉద్యోగం లేదా స్వంత వ్యాపారం ప్రారంభించేందుకు అవసరమైన నైపుణ్యాలు నేర్పిస్తున్నారు.ఈ శిక్షణ ద్వారా ఉద్యోగం ద్వారా నెలకు ?20,000--?30,000, స్వయం ఉపాధి లేదా ఫ్రీలాన్సింగ్ ద్వారా ?30,000--?50,000 వరకు ఆదాయ అవకాశాలు ఉన్నాయి. 25 సంవత్సరాల అనుభవం గల నిపుణులచే శిక్షణ, టూల్‌కిట్, సర్టిఫికేట్, ఇంటర్న్‌షిప్ మరియు ఇన్‌హౌస్ జాబ్ ఆఫర్ అవకాశాలు అందిస్తారు.సమీపంలో ఫుడ్‌తో కూడిన వసతి సౌకర్యం అందుబాటులో ఉంది, వసతి ఖర్చులు విద్యార్థులే భరించాలి. కోర్సు ఫీజు ?25,000గా నిర్ణయించారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.సంప్రదించండి: 9949387389విన్‌టెక్ కంప్యూటర్స్, హైదరాబాద్

# కొత్త CPS విత్‌డ్రాయల్ నియమాలు -- 2026

**నిజం న్యూస్ హైదరాబాద్, మార్చి 5:**జూలా లో కొత్త విత్‌డ్రాయల్ నియమాలు 01 జనవరి 2026 నుండి అమల్లోకి వచ్చాయి.చిన్న పెన్షన్ మొత్తాలకు పూర్తి విత్‌డ్రాయల్ అవకాశం, పెద్ద మొత్తాలకు అమౌంట్ బట్టి విత్ డ్రాయల్ . రిటైర్మెంట్ సమయంలో (ాబజూవతీఖఅఋఖఅశీఅ) పెన్షన్ సంపదా ?8 లక్షలు 100% మొత్తం తీసుకోవచ్చు8--12 లక్షలు 6 లక్షల వరకు లంప్‌సమ్, మిగతా మొత్తం పెన్షన్/అన్యుటీ12 లక్షలకు పైగా ? 60% లంప్‌సమ్ ం కనీసం 40% అన్యుటీలిసర్వీస్ నుంచి ముందుగానే బయటకు వస్తే (=వంఅస్త్రఖఅశీఅ / =వఎశీఋశ్రీ)5 లక్షలు 100% మొత్తం తీసుకోవచ్చు5 లక్షలకు పైగా 20% లంప్‌సమ్ ం 80% అన్యుటీ తప్పనిసరిఉద్యోగి మరణించిన సందర్భంలో8 లక్షలు నామినీకి 100% మొత్తం8--12 లక్షలు 6 లక్షల వరకు లంప్‌సమ్12 లక్షలకు పైగా 20% లంప్‌సమ్ ం 80% అన్యుటీఈ కొత్త నియమాలు 01-01-2026 నుండి అమల్లో ఉన్నాయి 10వ తరగతి హాల్ టికెట్లు విడుదల ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోండి.

## ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా..

# వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రొటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

### ప్రొటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రొటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రొటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రొటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

### ప్రొటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు

గతంలో, ప్రొటీన్ బార్‌లు లేదా హై-ప్రొటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రొటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రొటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రొటీన్ బార్‌లు, ప్రొటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.

### ప్రొటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?

కొన్ని ప్రొటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రొటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రొటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.

### లాభాలు:

క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రొటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రొటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రొటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రొటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి.

### నష్టాలు:

ప్రొటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రొటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

# భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా


ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

### లక్షణాలు ఇలా ఉంటున్నాయి..

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.

### చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్



పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

### భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు. జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
శుక్రవారం 06 - 03 - 2026

# చైతూ ఇప్పటికి మెయిన్ గేమ్‌లోకి వచ్చాడా?



టాలీవుడ్‌లో హీరోలకు కొదవలేదు. ఇతర ఇండస్ట్రీలతో పోలిస్తే మన దగ్గర హీరోలు చాలా మందే ఉన్నారు. ఇందులో స్టార్స్ కుటుంబాల వారసులు కూడా ఎక్కువే. అయితే చాలా వరకు స్టార్స్ ఫ్యామిలీ వారసుల్లో కొంత మంది ఇప్పటి వరకు వారికున్న యాక్టింగ్ ప్రొటెన్షియాలిటీకి తగ్గ సక్సెస్‌లని, ఆ స్థాయి కథలని..క్యారెక్టర్లని ఇంత వరకు చేయలేకపోతున్నావారు ఇద్దరు ముగ్గురున్నారు. వారిలో ముందు వరుసలో నిలుస్తున్నహీరో అక్కినేని నాగచైతన్య. అక్కినేని నాగార్జున వారసుడిగా అరంగేట్రం చేసినా ఇంత వరకు తన సత్తాకు తగ్గ క్యారెక్టర్, సినిమా చేయలేకపోతున్నాడు. ాాశ్రీంశీ =ఖు౹ - శంకర్ ట్రెండ్ సెట్టర్ మిస్సయాడట! ాాంజవతీఅంవఎవత్ అలాంటి కథల్ని ఎంచుకుని రేస్‌లో ముందుకు రాలేకపోతున్నాడు అనే భావన అక్కినేని అభిమానుల్లో గత కొంత కాలంగా వినిపిస్తూనే ఉంది. చైతూ ఫస్ట్ మూవీ -జోష్-. ఇందులో తను ప్రదర్శించిన నటన, చూపించిన హావభావాలు, ప్రదర్శించిన యాటిట్యూడ్ మరే సినిమాలో చూపించలేదు. ఫస్ట్ మూవీలోనే అనుభవం ఉన్న ఆర్టిస్టులా అన్ని వేరియేషన్స్ చూపించిన నాగచైతన్యలో మంచి నటుడు ఉన్నాడని ఫస్ట్ మూవీతో అందరికి అర్థమైంది. కానీ తనకు తగ్గ కథలని ఇప్పటి వరకు చేయలేదు నాగాచైతన్య. ప్రీమియర్ సక్సెస్.. శ్రీవిష్ణు 'మృత్యుంజయ్' టీమ్ ఏమందంటే? నటుడిగా, హీరోగా అతనికున్న ప్రొటెన్షియలిటీకి తగ్గ సినిమా చేస్తే చూడాలని గత కొన్నేళ్లుగా అక్కినేని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అది ఇప్పటికి నెరవేరబోతున్నట్టుగా తెలుస్తోంది. నాగచైతన్య నటిస్తున్న తాజా మూవీ -వృశకర్మ-. చైతూ నటిస్తున్న 24వ సినిమా ఇది. మీనాక్షీ చౌదరి కథానియికగా నటిస్తోంది. ఇదొక మిస్టికల్ యాక్షన్ థ్రిల్లర్. -విరూపాక్ష- ఫేమ్ కార్తిక్ దండు దర్శకుడు. ట్రెజర్ హంటర్‌గా నాగచైతన్య నటిస్తున్నాడు. ఈ మూవీ బడ్జెట్ రూ.120 కోట్లు. చైతూ కెరీర్‌లో ఈ స్థాయి భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఫస్ట్ మూవీ ఇది. ాాశ్రీంశీ =ఖు౹ - 8 వారాల ఓటీటీ విండో చిన్న నిర్మాతలకు వరమా? శాపమా? తాజాగా ఈ మూవీ గ్లింప్స్‌ని మేకర్స్ రిలీజ్ చేశారు. గత చిత్రాలకు భిన్నంగా చైతూ ఇందులో కనిపిస్తున్నాడు. కంటెంట్, క్యారెక్టర్ చాలా ఇంటెన్సిటీతో పవర్ ఫుల్‌గా సాగుతుదని తెలుస్తోంది. తన కెరీర్‌ని మలుపు తిప్పే సినిమా ఇదని బాహాటంగానే చెబుతున్నాడు. ఈ మూవ్‌మెంట్ కోసం ఎదురు చూస్తున్నా.. నా కెరీర్‌లోనే ఇదొక బెస్ట్ మూవీ అవుతుందని గట్ ఫీలింగ్‌తో చెబుతుండగం గమనార్హం. కంటెంట్ సినిమాలు.. బాక్సాఫీస్ ఫేట్ మారుస్తాయా? గతంలో దేవ కట్టతో చేసిన -ఆటోనగర్ సూర్య- సినిమాతో నాగచైతన్య స్టార్ లీగ్‌లోకి ఎంటరవుతాడని అంతా భావించారు. దానికి సంబంధించిన డైలాగ్ టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాల్ని పెంచేయడంతో అభిమానులు కూడా ఖుషీ అయ్యారు. కంటెంట్ మిస్‌ఫైర్ కావడం, రిలీజ్ డిలే కావడంతో ఆశించిన స్థాయి విజయాన్ని సొంతం చేసుకోలేకపోయింది. మళ్లీ ఇన్నాళ్లకు -వృశకర్మ-తో అక్కినేని అభిమానులు ఎదురుచూస్తున్న కమర్షియల్ బ్లాక్ బస్టర్ చైతూకు రాబోతోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చైతూ కూడా చాలా స్ట్రాంగ్‌గా చెబుతున్నాడు. ఈ సారి ఫ్యాన్స్ ఎదురు చూస్తున్న కమర్షియల్ సక్సెస్ కొట్టేస్తామని..అంతా ఆశిస్తున్నట్టే -వృశకర్మ- బ్లాక్‌బస్టర్ హిట్ అయితే చైతూ కెరీర్ మరో మలుపు తిరగడం ఖాయం.

# 40 ఏళ్ల వయసులోనూ 20 ఏళ్ల ఫిట్‌నెస్.. దీపికా పదుకొనే అందం వెనుక ఉన్న '5 నిమిషాల' మ్యాజిక్



ఆమె ఒక అంతర్జాతీయ ఐకాన్.. అందం, అభినయం కలబోసిన రూపం. సాధారణంగా గ్లామర్ ప్రపంచంలో ఉండేవారు కేవలం చూడటానికి బాగుండాలి అనే లక్ష్యంతో కఠినమైన డైట్లు చేస్తుంటారు. కానీ, ఈమె ఆలోచనా విధానం వేరు. తాను వర్కవుట్లు చేసేది అందంగా కనిపించడం కోసం కాదు, 'ఫిట్‌గా అనిపించడం' కోసం అని ఆమె చెబుతారు. ఉదయం 6 గంటలకే జిమ్‌లో చెమటలు చిందించడం మొదలుపెట్టి, అత్యంత క్లిష్టమైన యోగాసనాలను కూడా సులభంగా వేసే ఆమె పట్టుదల వెనుక ఉన్న అసలు కారణాలు ఏంటో తెలుసుకుందాం. వెండితెరపై తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని సృష్టించుకున్న గ్లామర్ క్వీన్ దీపికా పదుకొనే. వయసు నాలుగు పదులకు చేరువైనా, ఇప్పటికీ ఆకట్టుకునే అందం, అంతకంటే మెరుగైన ఫిట్‌నెస్‌తో కనిపిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. సినిమాల్లో ఆమె చేసే సాహసాలు, ఇంటర్వ్యూలలో ఆమె వెలిగిపోయే చర్మం వెనుక ఉన్న రహస్యాలను తెలుసుకోవాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. మనశ్శాంతికి పునాది. దీపికా ఇన్ స్టాగ్రామ్ ఫాలో అయ్యేవారికి ఆమె యోగా పట్ల చూపే ఆసక్తి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆమె నిత్యం చేసే ఆసనాల్లో 'విపరీత కరణి' అత్యంత ముఖ్యమైనది. బిజీ షెడ్యూల్స్ మరియు ట్రావెలింగ్ లో ఉన్నప్పుడు కూడా కేవలం 5 నిమిషాల పాటు ఈ ఆసనాన్ని ఆమె తప్పక వేస్తారు. ఇది నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచడమే కాకుండా, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వీటితో పాటు చక్రసనం, శీర్షాసనం, మాలాసనం వంటి అడ్వాన్స్‌డ్ ఆసనాలను కూడా ఆమె క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తారు. యోగాతో పాటు దీపికా స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌కు సమాన ప్రాధాన్యత ఇస్తారు. ఉదయం 6 గంటలకే నిద్రలేచి ఫిట్‌నెస్ కోచ్ యాస్మిన్ కరాచీవాలా పర్యవేక్షణలో కఠినమైన వర్కవుట్లు చేస్తారు. ఇది ఆమె శరీరానికి ఫ్లెక్సిబిలిటీని, స్టామినా, కోర్ స్ట్రెంత్‌ను అందిస్తుంది. డైట్ అంటే తక్కువ తినడం లేదా నచ్చినవి మానేసి ఆకలితో ఉండటం కాదని దీపికా అంటారు. 'డైట్' అనే పదం గ్రీకు పదం 'ఎఱుఖుఝ' నుండి వచ్చిందని, దాని అర్థం 'జీవన విధానం' అని ఆమె వివరిస్తారు. ఆమె ఎప్పుడూ ఒక క్రమబద్ధమైన సమతుల్య ఆహారాన్ని అనుసరిస్తారు. ఆమె ఆహారంలో రోటీ, గ్రిల్డ్ ఫిష్, కూరగాయలు మరియు సలాడ్లు ప్రధానంగా ఉంటాయి. అయితే, అప్పుడప్పుడు సమోసాలు, బ్రౌనీలు, పాన్‌కేక్‌లను కూడా ఆస్వాదిస్తారు. కాకపోతే, 'బాలెన్స్, కన్సిస్టెన్సీ, మరియు మన శరీరానికి ఏది కావాలో అది వినడం' అనే మూడు సూత్రాలను ఆమె ఎప్పుడూ విస్మరించరు. వయసు అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమేనని దీపికా నిరూపిస్తున్నారు. యోగా ఆమెను మానసికంగా ప్రశాంతంగా ఉంచితే, జిమ్ ఆమెను శారీరకంగా దృఢంగా మారుస్తోంది. ఆరోగ్యంగా ఉండాలనుకునే ప్రతి ఒక్కరూ దీపికా చెప్పినట్లుగా.. అందం కంటే ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇస్తే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చు.

# శ్రద్ధా కపూర్ అందం వెనుక 'వీగన్' రహస్యం ఇదే! మాంసాహారం వదిలేసి ఏం తింటోందో తెలుసా?



ఆమె ఒక స్టార్ హీరో కూతురు.. బాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న ప్రతిభావంతురాలు. వయసు నాలుగు పదులకు చేరువవుతున్నా, ఇప్పటికీ కాలేజీ అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె అందం వెనుక ఖరీదైన మేకప్ ఉంది అనుకుంటే మీరు పొరబడినట్లే. లోపలి నుండి ఆరోగ్యంగా ఉంటేనే ముఖంలో ఆ మెరుపు వస్తుందని ఆమె నమ్ముతుంది. అందుకే రెండేళ్ల క్రితం ఆమె తన డైట్ లో ఒక విప్లవాత్మక మార్పు చేసుకుంది. తనకెంతో ఇష్టమైన ఆహారాలను పక్కన పెట్టి ఒక కొత్త బాట పట్టింది. బాలీవుడ్ గర్ల్ నెక్స్ట్ డోర్ శ్రద్ధా కపూర్ తన సహజమైన నటనతోనే కాకుండా, తన ఫిట్‌నెస్ మరియు వెలిగిపోయే చర్మంతో ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ప్రస్తుతం ఆమె జీవనశైలిలో వచ్చిన ఒక ముఖ్యమైన మార్పు ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశమైంది. అదే ఆమె వీగన్ ప్రయాణం.వీగన్ ప్రయోగానికి శ్రీకారం.. ఒక ఇంటర్వ్యూలో శ్రద్ధా కపూర్ తాను వీగన్‌గా మారినట్లు వెల్లడించారు. జంతువుల పట్ల ప్రేమ లేదా అథ్లెటిక్ అవసరాల కోసం కాకుండా, కేవలం శారీరకంగా మరింత మెరుగ్గా అనిపించడం కోసమే ఆమె ఈ మార్పును ఎంచుకుంది. "మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవడం వల్ల నాలో చాలా ఆసక్తికరమైన మార్పు వచ్చింది, ఇది నాకు చాలా మంచి అనుభూతిని ఇస్తోంది" అని ఆమె తన అనుభవాన్ని పంచుకున్నారు. వీగన్ అంటే కేవలం మాంసం మానేయడం మాత్రమే కాదు, పాలు, గుడ్లు, తేనె వంటి జంతువుల నుండి లభించే ఏ పదార్థాన్ని తీసుకోకపోవడం. సింపుల్ డైట్ ప్లాన్ ఇంత పెద్ద నటి అయినప్పటికీ, శ్రద్ధా కపూర్ ఆహారం చాలా సాదాసీదాగా ఉంటుంది. ఆమెకు మన భారతీయ సాంప్రదాయ వంటకాలైన పప్పు, అన్నం మరియు కూరలు అంటే చాలా ఇష్టం. విశేషమేమిటంటే, ఆమెకు చపాతీలు తినడం అస్సలు నచ్చదు. అప్పుడప్పుడు వెరైటీ కోసం కాంటినెంటల్ లేదా ఏషియన్ వంటకాలను రుచి చూస్తుంటారు. వేయించిన పదార్థాలు, చిప్స్, కూల్ డ్రింక్స్‌కు ఆమె సాధ్యమైనంత వరకు దూరంగా ఉంటారు. ఒకవేళ ఆకలిగా అనిపిస్తే డ్రై ఫ్రూట్స్ ను స్నాక్స్ లా తీసుకుంటారు. శ్రద్ధా కపూర్ అందం వెనుక ఉన్న మరో పెద్ద సీక్రెట్ ఆమె 'డిన్నర్' టైమింగ్స్. సాయంత్రం 6:30 నుండి 7:30 గంటల లోపే ఆమె తన రాత్రి భోజనాన్ని ముగించేస్తారు. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడటమే కాకుండా, మంచి నిద్ర పడుతుందని ఆమె చెబుతారు. అలాగే సాయంత్రం 6 గంటల లోపే వర్కవుట్లు పూర్తి చేయడం ఆమె దినచర్యలో భాగం. క్రమశిక్షణతో కూడిన ఈ అలవాట్లే ఆమెను 39 ఏళ్ల వయసులో కూడా ఎంతో ఉత్సాహంగా, యవ్వనంగా ఉంచుతున్నాయి. జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే అద్భుతమైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని శ్రద్ధా నిరూపిస్తోంది. అయితే ఇటువంటి పెద్ద మార్పులు చేసే ముందు నిపుణుల సలహా తీసుకోవడం ముఖ్యం.

# కపూర్ గాళ్ ఇలాగే ఉంటే కెరీర్ ఖతమ్

శ్రీదేవి చిన్న కుమార్తె ఖుషీ కపూర్ సోషల్ మీడియాలో తనదైన రెబలిజం ప్రదర్శిస్తూ వార్తల్లో నిలుస్తోంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోషూట్ నెట్టింట సెగలు పుట్టిస్తోంది. ముఖ్యంగా తన ఇన్నర్ అందాలను ఎలివేట్ చేస్తూ, బోల్డ్ కట్స్ ఉన్న దుస్తుల్లో ఖుషీ ఇచ్చిన ఫోజులు తనలోని గ్లామర్ యాంగిల్‌ను కొత్తగా ఆవిష్కరించాయి. -ది ఆర్చీస్- సినిమాతో నటిగా పరిచయమైన ఈ బ్యూటీ ఇప్పుడు తనను తాను ఒక పూర్తిస్థాయి కమర్షియల్ హీరోయిన్‌గా ప్రొజెక్ట్ చేసుకోవడానికి ఈ రేంజ్ ఫోటోషూట్లను ఆశ్రయిస్తున్నట్లు కనిపిస్తోంది. ాాశ్రీంశీ =ఖు౹ - శంకర్ ట్రెండ్ సెట్టర్ మిస్సయాడట! ాాంజవతీఅంవఎవత్ అయితే ఖుషీకి ఎన్ని అవకాశాలు వస్తున్నా, ఇప్పటివరకూ సరైన -లక్- కలిసి రాలేదనే చెప్పాలి. మొదటి సినిమా ఓటిటి (ఱు) కే పరిమితం అవ్వడం.. అందులో తన నటనకు మిశ్రమ స్పందన రావడం ఖుషీ కెరీర్‌పై ప్రభావం చూపింది. అక్క జాన్వీ కపూర్ ఇప్పటికే బాలీవుడ్‌లో నిలదొక్కుకోగా.. ఖుషీ మాత్రం ఇంకా తనకంటూ ఒక బలమైన ముద్ర వేయడానికి స్ట్రగుల్ అవుతోంది. కేవలం ఇన్‌స్టాగ్రామ్ ఫాలోయింగ్‌ను నమ్ముకుంటే కెరీర్ ముందుకు సాగదని విశ్లేషకులు భావిస్తున్నారు. చైతూ ఇప్పటికి మెయిన్ గేమ్‌లోకి వచ్చాడా? ఈ క్రమంలో ఈ గ్లామరస్ ఫోటోషూట్లు ఖుషీ కెరీర్‌ను ఎలా కాపాడగలవు? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ప్రస్తుతం ఉన్న ట్రెండ్ ప్రకారం.. మేకర్స్ దృష్టిలో పడటానికి గ్లామర్ షో ఒక సులువైన మార్గంగా మారింది. ముఖ్యంగా యూత్ ఆడియన్స్‌ను ఆకట్టుకోవడానికి.. పెద్ద హీరోల సరసన అవకాశాల కోసం ఇలాంటి ఫోటోషూట్లు ఒక రకమైన విజిటింగ్ కార్డ్ లా పనిచేస్తాయి. ఖుషీ తన రెబలిజం ద్వారా తను కేవలం సాఫ్ట్ రోల్స్ మాత్రమే కాదు.. బోల్డ్ క్యారెక్టర్లు కూడా చేయగలనని దర్శక నిర్మాతలకు సంకేతాలు పంపుతోంది. ప్రీమియర్ సక్సెస్.. శ్రీవిష్ణు 'మృత్యుంజయ్' టీమ్ ఏమందంటే? కానీ.. చివరగా నటిగా నిలబడాలంటే కేవలం అందచందాలు మాత్రమే సరిపోవు. సరైన కథలను ఎంచుకోవడం, తన నటనను మెరుగుపరుచుకోవడం ఖుషీకి అత్యంత కీలకం. ఈ గ్లామర్ జిమ్మిక్కులు ఒక స్థాయి వరకు క్రేజ్ తెచ్చిపెట్టగలవు కానీ.. బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాలంటే పెర్ఫార్మెన్స్ మాత్రమే తనను కాపాడగలదు. మరి ఈ రెబలిజం ఖుషీకి నెక్స్ట్ లెవల్ ఆఫర్స్ తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాలి. కెరీర్ మ్యాటర్ కి వస్తే, నాదనియాన్, లవ్ టుడే చిత్రాలు ఫ్లాపులుగా మిగిలాయి. ప్రస్తుతం శ్రీదేవి నటించిన మామ్ మూవీ సీక్వెల్ లో నటిస్తోందని కథనాలొస్తున్నాయి. కరణ్ జోహార్‌కు చెందిన ధర్మ ప్రొడక్షన్స్ తో మరికొన్ని చిత్రాలకు ఒప్పందాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఒక ఫిమేల్ ఓరియెంటెడ్ కథపై కూడా చర్చలు జరుగుతున్నాయి.





# ఇది అనధికార ప్రకటనా..? పెళ్లి వేడుకకు జంటగా వచ్చిన హీరో, హీరోయిన్



తమిళ సినీ నటుడు విజయ్, ప్రముఖ నటి త్రిష కృష్ణన్ మళ్లీ కలిసి కనిపించడంతో సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది. ఇటీవల జరిగిన ఓ వివాహ వేడుకకు ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఒకే కారులో కార్యక్రమ స్థలానికి చేరుకున్న వీరిద్దరూ లోపలికి కూడా కలిసి నడుచుకుంటూ వెళ్లడం అక్కడున్న వారి దృష్టిని ఆకర్షించింది. సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన వీరిద్దరూ పర్‌ఫెక్ట్ జంటలా ఉన్నారంటూ అక్కడి దృశ్యాలు నెట్టింట వేగంగా వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే వీరిద్దరి స్నేహం గురించి చాలా కాలంగా చర్చ జరుగుతోంది. గతంలో కూడా పలు సందర్భాల్లో కలిసి కనిపించినప్పటికీ, తాజాగా మళ్లీ ఒకే కార్యక్రమానికి కలిసి రావడం ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా విజయ్ వెంటే త్రిష నడుచుకుంటూ వెళ్లిన దృశ్యాలు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారాయి. సోషల్ మీడియాలో వీరి వీడియో తెగ ట్రెండ్ అవుతోంది. ప్రజంట్ విజయ్ వ్యక్తిగత జీవితం కూడా వార్తల్లో నిలుస్తోంది. ఒక హీరోయిన్‌తో విజయ్‌కు సన్నిహిత సంబంధం ఉందంటూ ఆయన భార్య సంగీత విడాకుల కోసం ప్రయత్నిస్తున్నారనే ప్రచారం కొంతకాలంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో త్రిషతో కలిసి విజయ్ పబ్లిక్‌గా కనిపించడం మరింత చర్చకు దారి తీసింది. ఇంకోవైపు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్‌పై ప్రత్యర్థులు కూడా విమర్శలు గుప్పిస్తున్నారు. త్రిష పేరు ప్రస్తావిస్తూ రాజకీయంగా దాడులు చేస్తున్నా, విజయ్ మాత్రం ఈ అంశంపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. రాజకీయ విమర్శలు, వ్యక్తిగత జీవితం చుట్టూ తిరుగుతున్న వార్తలు, భార్య విడాకుల పిటిషన్ వంటి అంశాల మధ్య కూడా విజయ్ త్రిషతో కలిసి కార్యక్రమాల్లో కనిపించడం ఆసక్తిని కలిగిస్తోంది. ఈ పరిస్థితుల్లో విజయ్ నిజంగా ఏం చెప్పాలనుకుంటున్నారు? ఆయన మౌనం వెనుక సందేశమేంటన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. అయితే ఈ ప్రశ్నకు సమాధానం మాత్రం ఇంకా ఓపెన్ సీక్రెట్‌లాగానే మిగిలింది.

# 'మృత్యుంజయ్' మూవీ రివ్యూ.. శ్రీవిష్ణు ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలా ఉందంటే?

కంటెంట్ ఉన్న కథలని ఎంచుకోవడంలో టాలీవుడ్‌లో శ్రీవిష్ణుది ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన శైలి. ఈ మధ్య కాలంలో వరుసగా ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్స్‌తో నవ్వించిన శ్రీవిష్ణు.. ఈసారి ట్రాక్ మార్చి 'మృత్యుంజయ్' అనే ఒక సీరియస్ ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. 'సామజవరగమన' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత రెబా మోనికా జాన్‌తో శ్రీవిష్ణు జతకట్టిన ఈ చిత్రంపై ముందు నుంచే మంచి అంచనాలు ఉన్నాయి. మరి ఈ మర్డర్ మిస్టరీ ప్రేక్షకులను ఏ మేరకు మెప్పించిందో ఈ రివ్యూలో చూద్దాం.నటీనటులు: శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్, బాల ఆదిత్య, సుదర్శన్, రచ్చ రవి, అయ్యప్ప పి. శర్మ తదితరులు..

సంగీతం: కాల భైరవ

సినిమాటోగ్రఫీ: విద్యా సాగర్ చింత

ఎడిటింగ్: శ్రీకర్ ప్రసాద్

దర్శకుడు: హుస్సేన్ షా కిరణ్

నిర్మాతలు: సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి

కథ: జై (శ్రీవిష్ణు) ఓ దినపత్రికలో అడ్వర్టైజ్‌మెంట్స్ తీసుకొచ్చే ఉద్యోగం చేస్తుంటాడు. ఎప్పటికైనా మంచి క్రైమ్ రిపోర్టర్ అవ్వాలన్నది అతని కల. అయితే తనకున్న టార్గెట్స్ కోసం చనిపోయిన వారి ఇళ్లకు వెళ్లి వాళ్ళ చేత పేపర్‌లో శ్రద్ధాంజలి యాడ్స్ వేయిస్తుంటాడు. ఆ క్రమంలో ఒకసారి అచ్యుత్ రావ్ (బాల ఆదిత్య) అనే వ్యక్తి కరెంట్ షాక్ కొట్టి చనిపోతే ఆ ఇంటికి వెళ్తాడు. అక్కడ అచ్యుత్ కూతురు అంజలి ఏడవకుండా దీనంగా ఉండటం జైని కదిలిస్తుంది. నీ తండ్రి మరణానికి గల కారణం కనుక్కుంటానని ఆ పాపకు మాటిస్తాడు. సరిగ్గా అదే సమయంలో మరో వ్యక్తి కూడా అనుమానాస్పదంగా చనిపోతాడు. ఈ రెండు కేవలం ప్రమాదాలు కావని, పక్కా ప్లాన్‌తో జరిగిన హత్యలని జైకి అనుమానం వస్తుంది. ఈ రెండు కేసులను డీల్ చేస్తున్న ఏసీపీ సీత పరశురాం (రెబా మోనికా జాన్)కి హీరో తన ఇన్వెస్టిగేషన్‌తో ఎలా సాయపడ్డాడు? అసలు ఎలాంటి క్లూ వదలకుండా ఆ హత్యలు చేస్తున్న ఆ కనిపించని హంతకుడు ఎవరు? అతని వెనుక ఉన్న అదృశ్య శక్తులు ఎవరు? అనేది మిగతా కథ.

కథనం: థ్రిల్లర్ సినిమాలకు స్క్రీన్ ప్లే అత్యంత కీలకం. నెక్స్ట్ ఏం జరుగుతుందనే ఉత్కంఠను రేకెత్తించడంలో దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ సక్సెస్ అయ్యాడు. సినిమా మొదలైన పది నిమిషాలకే అసలు కథలోకి తీసుకెళ్లిపోవడం, అనవసరమైన కామెడీ ట్రాక్స్, పాటలు ఇరికించకుండా కంటెంట్‌కి కట్టుబడి సినిమాను నడపడం అతిపెద్ద ప్లస్ పాయింట్. ముఖ్యంగా సెకండాఫ్‌లో హీరో, విలన్ మధ్య నడిచే మైండ్ గేమ్ ఆడియన్స్‌ను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెడుతుంది. విలన్ ఎవరు అనేది ప్రేక్షకులకు ముందే తెలిసినా, హీరో అతన్ని ఎలా ట్రాక్ చేసి పట్టుకుంటాడనే ప్రాసెస్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంటుంది. అయితే క్లైమాక్స్‌లో హంతకుడికి డీల్ ఇచ్చిన అసలు వ్యక్తులు ఎవరు, ఎందుకు ఈ హత్యలు చేయించారు అనే మోటివ్‌ను ఇంకాస్త బలంగా, క్లియర్‌గా వివరించి ఉంటే బాగుండేది అనిపిస్తుంది. క్లైమాక్స్ డీటెయిలింగ్‌లో కాస్త క్లారిటీ మిస్ అవ్వడం, రెగ్యులర్ కమర్షియల్ ఎలిమెంట్స్ ఆశించే వారికి ఈ సినిమా నచ్చకపోవచ్చు. వరుస కామెడీ సినిమాలతో కొంచెం గ్యాప్ తీసుకున్న శ్రీవిష్ణు, మళ్లీ తన స్ట్రాంగ్ జోన్ అయిన 'కంటెంట్ ఓరియెంటెడ్' సినిమాతో కంబ్యాక్ ఇచ్చాడు. ఎలాంటి డీవియేషన్స్ లేకుండా, ఆద్యంతం ఆసక్తికరమైన మైండ్ గేమ్‌తో సాగే 'మృత్యుంజయ్'.. థ్రిల్లర్ జానర్‌ను ఇష్టపడే వారికి ఒక పర్ఫెక్ట్ వాచ్.

నటీనటులు: శ్రీవిష్ణు తన రెగ్యులర్ కామెడీ ఇమేజ్‌ను పక్కనపెట్టి 'జై' పాత్రలో చాలా సెటిల్డ్‌గా నటించాడు. ఒక సిన్సియర్ అండ్ సీరియస్ రోల్‌ను అతను క్యారీ చేసిన విధానం మెప్పిస్తుంది. ఏసీపీ సీత పాత్రలో రెబా మోనికా జాన్ నీట్‌గా సరిపోయింది. పోలీస్ ఆఫీసర్‌గా ఆమె బాడీ లాంగ్వేజ్ బాగుంది. బాల ఆదిత్య, సుదర్శన్ తమ పాత్రల పరిధి మేర చక్కగా నటించారు. మిగిలిన వాళ్ళు ఓకే.




టెక్నికల్ టీం: ఈ తరహా మర్డర్ మిస్టరీలకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రాణం పోస్తుంది. కాల భైరవ తన బీజీఎమ్‌తో ప్రతి సీన్‌లోనూ టెన్షన్ క్రియేట్ చేస్తూ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాడు. విద్యా సాగర్ చింత సినిమాటోగ్రఫీ మూడ్‌కి తగ్గట్టుగా డార్క్ అండ్ ఇంటెన్స్‌గా ఉంది. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ షార్ప్‌గా ఉండటం వల్ల ఎక్కడా బోరింగ్ మూమెంట్స్ రావు. సందీప్ గుణ్ణం నిర్మాణ విలువలు కథకు తగ్గట్టుగా చాలా రిచ్‌గా ఉన్నాయి.

పంచ్ లైన్: ఓవరాల్ గా మృత్యుంజయ్.. డీసెంట్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్..!